# కలమ్ముదార్ల కథ

బ్రాహ్మణుల్లో ఎలా వుంటుందో తెలియదు గాని మాలో తద్ది పండుగంటె ఎక్కడలేని తమకం. నా కాపదే పెండ్లి అయింది. అత్తవారి ఇంటికెళ్ళటం కొత్త. తీరా నేను వస్తానో రానో అని నా భార్య ముందుగా వుత్తరం వ్రాసి పంపింది.

"తద్ది పేరంటాల రావోయి
తయారుగున్నాము రావోయి
కోతి పేరంటాల రావోయి
కోరివున్నామయ్య రావోయి
సారెలు చీరలు తేవోయి
సిరిగల్లు నీయింట తేవోయి
ముక్క మునుసులన్నీ రావోయి
మోజుతో వండాము రావోయి

# అట్లతద్ది



మురిపముగ రాశాను రావోయి
ముద్దు చెల్లించాలి రావోయి
తప్పిపోయావంటె జాగ్రత్త
తగదు నీకిది ముందు జాగ్రత్త
విధి నీకు నా మాట జాగ్రత్త"

ఆ వుత్తరం చదివాక ఏమి చేయటానికి పాలుపోలేదు. మునియ్య చిన్ననాటి స్నేహితుడు. ప్రాణ మిత్రుడు గదా రహస్యం దాస్తాడని సలహా కొరకు ఆ వుత్తరం చూపించాను. తీరా వాడు ఏమి చేశాడో చూడండి. నాకు తెలియకుండానే పత్రికకు పంపాడు. బుద్ధి గడ్డితిని చూపించాను.

—ఎం. సత్యేంద్రకిరణ్ కుమార్

చెరువు "పొడిచి" చేపలు పట్టి పండగ చేస్తారు. ఆ ఏడాదీ పండగ చేయాలనుకున్నారు.

గూడెం మనుషులు సంకటయ్య వెంట ఆడుకుంటూ పాడుకుంటూ చెరువుపొడవడానికి వెళ్ళింది గూడెం పిల్లాపాపల్తో. ఆడుకుంటూ పాడుకుంటూ వెళ్ళిన వాళ్ళు ఆర్త నాదాలతో పిచ్చికేకలతో నెత్తుటి ముద్దలై గూడెం చేరారు.

పోశాలుకు పరిస్థితి ఏమీ అర్థంకాలేదు.

ఎవరి నోటవిన్నా ఆర్తనాదాలేగానీ ఎవరూ పరిస్థితి వివరించే స్థితిలో లేరు. ఆ నెత్తుటి శరీరాలు చూచి గుండె వడిచిపోయేలా జలదరించింది పోశాలుకు—

తంతెలు తంతెలుగా వీస్తూంది చలిగాలి: సూర్యుడు అప్పటికింకా వేడెక్కలేదు. ఆ చలిలో ఆ గాయాలు. నెత్తురు. గూడెం నిండా ఏడ్పులు. పెడబొబ్బలు ఇంతలో కొందరు కలిసి సంకటయ్యను మోసుకొచ్చారు. సంకటయ్య వెనకే ఇద్దరు ముగ్గురిని భుజాలమీద మోసుకువచ్చారు. వాళ్ళు దాదాపు శవాల్లా కనిపించారు పోశాలుకి.

పోశాలుపెడబొబ్బలు పెడుతూ ఎక్కడాలేని సత్తువ తెచ్చుకుని వాళ్ళ దగ్గరికి పరుగెత్తింది. సంకటయ్యని మోసుకొస్తున్న వాళ్ళు ఆమెని చూసి కాస్త దూరంలోనే ఆగిపోయారు. దానికేసి సూదికళ్ళతో గుచ్చి గుచ్చి చూస్తూ నిలబడ్డారు.

"సూడవే కళ్ళారా సూడు. ఇంకేం కుళ్ళ పొడుద్దామని ఇంకేం చూద్దామని" అంటూ ఆవేశంగా దాని మీదకు వచ్చేడు వరదయ్య-

"మహా తల్లి! ఏం చెప్పుకుని నేల మీద పడ్డదో!"

"వాడు కడుపున బడ్డడు: అమ్మమ్మ... కరవు....బీబచ్చం...."

"ఎందుకు ఎందుకీ బతుకు నట్టేట్లో ముంచనా?"

పోశాలుని తలో మాటా అన్నారు.

ఇదంతా తన బిడ్డ మూలంగానే. వాడెక్కడ వున్నా వీళ్ళందరి ముందూ అందరి కళ్ళ ముందూ నిలబెట్టి నిలువునా చీల్చి చేవరని వాడి రక్తంతో తడిపేయాలన్నంత కోపమొచ్చింది దానికి.

కోపంతో వూగిపోయింది. కాలిపోయింది పిచ్చి పట్టినట్లు చెట్లల్లోకి పరిగెత్తసాగింది. దాని వెనకనే పరిగెత్తుకుంటూ వెళ్ళి దాన్ని లాక్కు వచ్చారు కొందరు ఆడవాళ్ళు-లోపలికి తీసుకు వచ్చి గుడిసెలో మంచమ్మీద కూలేశారు. అంత మంది మధ్య చేవడానికి వీలుపడలేదు పోశాలుకి.

గూడెం మనుషులు కళ్ళు నిప్పులు చెరుగుతున్నాయి. పోశాలుని నరికి కుప్పలు వేయాలనన్నంత కోపం వాళ్ళ కళ్ళల్లో—వాళ్ళేం చేసినా అందుకు సిద్ధమై పోయింది పోశాలు. కొడుకునెలాగూ దక్కించుకోలేదు. తనుచచ్చిపోతేగానీ గూడానికి బతుకు లేదనుకుంది. పోశాలు. ఏ క్షణానికైనా చచ్చిపోడానికే సిద్ధమైంది పోశాలు. కొడుకు ఎవరో ద్రోహులతో కలిసి తిరుగుతున్నాడని జాగ్రత్తపడమని గూడెం హెచ్చరించిన రోజే తనకు చావు రాసిపెట్టాడనుకుంది. వాళ్ళతో కలిసి దొంగతనాలు. దోపిళ్ళు. ఇళ్ళు తగులబెట్టడాలు ఖూనీలు చేస్తున్నాడని. వాడికోసం పోలీసులు తెగగాలిస్తున్నారని విన్నప్పుడు చావడానికే సిద్ధమైంది పోశాలు. ఇవ్వాళ వాడే ఇద్దరి ప్రాణాలు తీశాడు. దొర ఎడముకాల్లో వాడి మూలాన్నే తూటా దిగింది. రక్తం నేలపాలైంది. పిల్లల ఉసురుపోసుకున్నాడు.

"దొంగసచ్చినాడు, బస్మమైపో నీ. ఏదైనా చావనీ సచ్చిన పీడ విరగడవును" అంది అంతా గుర్తొచ్చి. కోపంగా ఆవేశంతో అలా అంటున్నప్పుడు ఎండిపోయిన దానికళ్ళల్లో తడిమెరిసించి.

"నీకు తెల్పుగదనే. తెలిసి తెలిసీ నేనే పాపమూ ఎరగనైతిని. సూడు! వాడేమైపోయాడో" వెక్కి వెక్కి కుళ్ళికుసిల్లి ఏడుస్తోంది పోశాలు.

"ఏడ్వకే....ఏడ్వకే" అంటూ వోదారుస్తోంది కనకాలు.

కనకాలు వోదార్చేకొద్దీ పోశాలుకి ఏడుపెక్కువవుతోంది. బిగ్గరగా, ఇంకా బిగ్గరగా ఏడ్వసాగింది.

చుట్టూ మౌనంగా గుమికూడారు గూడెం మనుషులు. అందరి కళ్ళల్లోనూ తడి మెరుస్తోంది. కనకాలు కళ్ళనిండా నీళ్ళు నిండుకున్నాయి.

"ఎందుకే ఏడుస్తావ్? ఎందుకు? వాడు నీ ఒక్కడికే కొడుకు కాదు. గూడేనికంతా కొడుకు. ఒక్కడు కట్టడి దాటిపోయిండంటే దానికి మనదంతా తప్పే. అందరి తప్పుకీశిక్ష నీ వొక్కదానికేనేటే" అని దగ్గరకొచ్చి వోదార్చసాగేడు సంకటయ్య.

సంకటయ్య మాటలు వినేసరికి పోశాలు గుండెల్లోంచి ఏడుపు తెరలు తెరలుగా పొరలు కొచ్చింది- బిగ్గరగా గొంతెత్తింది- అందరి మొఖాల మీదా విషాదం మౌనరూపం దాల్చినట్టుంది. అందరి కళ్ళల్లోనూ మృత్యువు నీడలు కమ్ముకుంటున్నాయి. గుసగుసలైనా లేవు.

ఉన్నట్టుండి చుక్కలా వూడిపడ్డాడు పోశాలు కొడుకు.